## TRUST BOARD OF Dr. D.V. RAJU MULTI ORGAN FOUNDATION

Chairman
**Dr. Badam Balakrishna**
Business, Cell : 9848160999
E-mail:badambk@yahoo.co.in

Secretary
**Dr. Damera Vijaya Lakshmi**
Psychologist, Cell : 9848536433
E-mail:dameravijisos@gmail.com

Treasurer
**Degala Ramesh**
Business, Cell : 9848147428
E-mail:dsnchandrasekhar@gmail.com

1st Vice Chairman
**Dr. Datla Ravi**
Opthalmologist, Cell : 9440177882
E-mail:drravi72@yahoo.com

2nd Vice Chairman
**Chundru Govinda Raju**
Business, Cell : 9949200666
E-mail:cgrbbas@gmail.com

Joint Secretary
**Kovvuri Ramireddy**
Business, Cell : 9246669999
E-mail:ramireddy_kovvuri@yahoo.co.in

P.R.O.
**Paladugu Subrahmanyam**
Retired Employee, Cell : 9866630191, E-mail:smpaladugu@yahoo.com

TRUSTEES

**Somu Prasad Rao**
Business, Cell : 9848160100

**Dr. B. Veerraju**
Cancer Surgeon, Cell : 9848124080

**Dr. K. Babji**
Neuro Surgeon, Cell : 9849147470

**Chelikani Venkata Surya Rao**
Business, Cell : 9848663333

**Pyda Krishna Rao**
Business, Cell : 9390216110

**Dr. K. Ramswaroop Jawahar**
Physician, Cell : 9848411101

**Pragallapati Kanakaraju**
Educationalist, Cell : 9440176110

**M.V. Krishna Reddy**
Business, Cell : 9951291155

**Smt. Grandhi Lalitha**
House Wife, Cell : 9866327777

**Dasari Sai Krishna**
Business, Cell : 9849933133

**Pydah Venkata Narayana**
Business, Cell : 9848142823

**Dr. K. Srimannarayana**
Children Specialist, Cell : 9849340472

**A.A.R. Mohan Rao**
Business, Cell : 9948811605

**Kollepalli Murali Krishna**
Business, Cell : 9440625353

**Kanumuri Ravichandra**
Business, Cell : 9490123363

**Dakamarri Sankara Rao**
Business, Cell : 9948429999

**Ayyagari Venkatesh**
Business, Cell : 9848167773

**Gollapudi Krishna Murthy**
Business, Cell : 9866662861

**Dr. A. Aditya Satya Prasanna**
Gastroenterologist & Hepatologist, Cell : 9885024455

**M. Visweswara Rao**
Marine Cargo Surveyor Executive Director, Cell : 9848122294



సెల్ : 88856 88833

# డా॥ డి.వి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ (రి.నెం. 33/2013)

స్పాన్సర్డ్ బై : **బాదం ఛారిటబుల్ ట్రస్ట్, కాకినాడ.**

# 34-1-27, దువ్వూరివారి సందు, దేవాలయం వీధి, కాకినాడ - 533 001

e-mail : mail@dvrmultiorganfoundation.in website : www.dvrmultiorganfoundation.in


## అవయవ దానం అంటే ఏమిటి ?

అర్ధాంతరంగా తనువు చాలించినా కలకాలం చిరంజీవిగా జీవించే అవకాశం ఉంది. అదే అవయవాల దానం. మరణించిన తరువాత శరీరాన్ని కాల్చడమో, పూడ్చడమో ద్వారా ఎవరికి పనికిరాకుండా చేయడం కన్నా సాటి మనిషికి ఉపయోగపడేలా చూడడం మనందరి తక్షణ కర్తవ్యం అవ్వాలి.

## అవయవ దానం ఎవరు చేయవచ్చు ?

మనసుండాలే కానీ అన్ని వయసులవారు అవయవదానానికి అర్హులే. ప్రమాదం లేఆ నివారణ కాని వ్యాధి వలన గాని ఒక వ్యక్తి కోమాలో ఉండి కేవలం వైద్య పరికరాల సహాయంతో సరఫరా అయ్యే ఆక్సిజన్ కారణంగా మాత్రమే గుండె పనిచేస్తూ రక్త ప్రసరణ జరుగుతున్నప్పటికి వైద్య పరికరాలు అందించే ఆక్సిజన్ నిలిపివేస్తే క్రమక్రమంగా గుండె, ఊపిరితిత్తులు ఇలా అన్ని అవయవాలు ఒకదాని తర్వాత మరొకటి పనిచేయడం మానేస్తాయి. “బ్రెయిన్‌డెడ్” స్థితిని గుర్తించగానే వైద్యులు ఆక్సిజన్ ఎక్కువ వత్తిడితో శరీరంలోఇ పంపుతూ ఉంటారు. అలా ఆ వ్యక్తి మరణించినా అవయవాలు పనిచేస్తున్న స్థితిలో ఉంచడం వలన వాటిని వేరుచేసి ఇతరులకు అమర్చే అవకాశం ఉంది.

ప్రమాదానికి గురైన వ్యక్తి ఏమాత్రం కోలుకునే అవకాశం ఉన్నా, వైద్యులు అతనిని బ్రతికించేందుకు ప్రయత్నిస్తారు. అన్ని ప్రయత్నాలు విఫలం అయిన తర్వాతే “బ్రెయిన్‌డెడ్”గా ప్రకటిస్తారు. మరింతగా అనుమానం లేకుండా వ్యవహరించేందుకు, ఆ వ్యక్తికి జరిగిన చికిత్సతో సంబంధం లేని, ప్రభుత్వం సిఫార్సు చేసిన డాక్టర్ల బృందం మళ్ళీ అన్ని రకాల పరీక్షలు జరిపి “బ్రెయిన్‌డెడ్”గా నిర్ధారిస్తుంది. అందువల్ల ఆ వ్యక్తి మరణం పట్ల ఎవరూ అనుమానపడాల్సిన అవసరం లేదు.

- బ్రెయిన్‌డెడ్ స్థితిలోని వ్యక్తి నుండి అవయవాలను సేకరించడం, ప్రభుత్వ అనుమతి పొందిన హాస్పిటల్స్‌లో మాత్రమే జరుగుతుంది.

### అవయవాల మార్పిడి అంటే ఏమిటి?

“బ్రెయిన్‌డెడ్” స్థితిలోని వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలను అవసరమైన వ్యక్తులను అమర్చడమే అవయవాల మర్పిడి (ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్) అంటారు. బ్రెయిన్‌డెడ్ స్థితిలోని వ్యక్తినుండి 24 నుండి 48 గంటలలోపు అవయవాలను సేకరించాలి. అలా సేకరించిన అవయవాలను ద్రవాలలో భద్రపరచి వేరొకరికి వీలైనంత త్వరలో అమర్చవలెను.

- “బ్రెయిన్‌డెడ్” స్థితిలోని వ్యక్తినుండి “గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, క్లోమం (ప్రాంక్రియాస్), పెద్ద, చిన్న ప్రేగులు, ఎముకలు, మూలుగ (బోన్ మ్యారో) కళ్ళు” సేకరించి నిర్ణీత సమయంలో అవసరమైన వ్యక్తులకు అమర్చవచ్చు.
- అవయవాల మార్పిడి ప్రభుత్వ అనుమతి పొందిన ఆసుపత్రులలో గల వెయిటింగ్ లిస్ట్‌ల ప్రకారం వరుస క్రమంలో రోగికి కబురుచేసి అమర్చడం జరుగుతుంది.

### అవయవ దానం కోసం మనం ఏమి చేయాలి ?

ముందుగా అవయవదానంపై మనం, మన కుటుంబ సభ్యులు అవగాహన కలిగించుకోవాలి. అవగాహన వచ్చిన తర్వాత అవయవదాన ప్రతిజ్ఞా పత్రాన్ని నింపి “డా డి.వి.రాజు మల్టి ఆర్గాన్ ఫౌండేషన్, కాకినాడ” వారికి అందజేసి వారినుండి “డోనర్ కార్డ్”ను తీసుకొని అది మనవద్ద ఉంచుకోవాలి.

- ఒకవేళ ప్రతిజ్ఞ చేయకపోయినా ఆ వ్యక్తికి “బ్రెయిన్ డెడ్” స్థితి సంభవిస్తే కుటుంబ సభ్యులు అవయవదానం చేయడానికి అంగీకరించినా సరిపోతుంది.
- ప్రతిజ్ఞ చేసిన తర్వాత దాత మనసు మార్చుకున్నా, కుటుంబ సభ్యులు వ్యతిరేకించినా అవయవదాన కార్యక్రమం జరుగదు. అవయవదానం అనేది స్వచ్ఛందంగా చేసే పని, దాతయొక్క కుటుంబ సభ్యుల అనుమతితో మాత్రమే జరుగుతుంది. ఒకరి వత్తిడితో జరిగేది కాదు.

### అవయవదాన ప్రక్రియలో ఏమైన డబ్బు చెల్లించాలా?

అవసరం లేదు. అవయవదాన ప్రక్రియలో ఏ స్థాయిలోనూ లాభాపేక్ష ప్రస్తావన ఉండదు. అవయవాలను ఎన్నడూ కొనడం, అమ్మడం జరగదు.

### అవయవదానం తర్వాత మృతదేహం ఛిద్రం (డిస్‌ఫిగర్‌మెంట్) అవుతుందా?

ఛిద్రం కాదు. అవయవాలు తొలగించిన తర్వాత మృతదేహం బాహ్య స్వరూపంలో ఎటువంటి మార్పు ఉండదు. కాబట్టి ఖననానికి గాని, దహనానికి గాని మతపరమైన అభ్యంతరాలు ఉండవు.

### అసలు అవయవదానం అవసరమా?

మనదేశంలో ఇప్పటివరకు సుమారు లక్షమందికి పైగా మూత్రపిండాలు (కిడ్నీలు) పాడైపోవడం ద్వారా, మరి అంతే మంది కాలేయం (లివర్) పాడైపోవడం ద్వారా అవయవాల మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రతీ సంవత్సరం సుమారు 4,000 మంది కిడ్నీలు మరియు 1,000 మంది లివర్ పాడైపోవడం వలన పైన పేర్కొన్న సంఖ్య పెరుగుచున్నది. అయితే ప్రతీ సంవత్సరం కేవలం 2,500 మందికి మాత్రమే కిడ్నీ మార్పిడి మరియు పదుల సంఖ్యలో మాత్రమే కాలేయ మార్పిడి ఆపరేషన్లు జరుగుతున్నాయి. అవయవాలు సకాలంలో అందుబాటులోకి వస్తే మరింత మందికి మనం ప్రాణదానం చేయవచ్చు. అవయవదానంపై మీకు ఇంకా సందేహాలు ఉంటే మా ఫౌండేషన్ వాలంటీర్లను సంప్రదించవచ్చు. వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. వివిధ కారణాలవల్ల “అవయవాల మార్పిడి” ఆపరేషన్‌కోసం వేచి ఉన్నవారికి కొత్త జీవితాన్ని ప్రసాదించడం మనందరి కర్తవ్యంగా గుర్తించండి.

### డా॥ డి.వి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ గురించి :

డా॥ డి.వి. రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ అవయవదానంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఏర్పాటైన ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. అవయవాల దానం ద్వారా ఆపదలో ఉన్న రోగులను కాపాడాలనే పవిత్ర ఆశయంతో మేము అహర్నిశలు పనిచేస్తూ ఉంటాము. ఒకవైపు లక్షలాది మంది దీర్ఘకాల వ్యాధులతో మరణిస్తుండగా, మరోవైపు అదే సంఖ్యలో ప్రమాదవశాత్తు జరుగుతున్న మరణాలు ఉంటున్నాయి. మనదేశంలో అవయవాల మార్పిడి ఆపరేషన్లు జరగకముందు పరిస్థితి ఎలాఉన్నా, ఇప్పుడు విస్తృతంగా అవయవాల మార్పిడి ఆపరేషన్లు జరుగుతున్నాయి. ప్రమాదాలలో మరణిస్తున్న వారి అవయవాలను ఈ రోగులకు అమరిస్తే...? కొన్ని వేలమంది ఆరోగ్యవంతమైన జీవితం పొందుతారు. రోగుల అవసరాలకు ఎలాంటి లాభాపేక్ష లేకుండా అవయవాలను సమకూర్చడం మా ఫౌండేషన్ ప్రధాన ఆశయం. ఈ ఆశయాన్ని ఆచరణలో పెట్టేందుకు అవయవ దానాన్ని స్వచ్ఛందంగా జరిగేలా మా ఫౌండేషన్ ప్రోత్సహిస్తుంది. ప్రమాదవశాత్తు మరణించేవారి అవయవాలను సేకరించేందుకు మీ సేవలో డా॥ డి.వి. రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ 24 గంటలు పనిచేస్తు ఉంటుంది.

### ఎవరు అవయవ దానం చేయకూడదు ?

ఎయిడ్స్, కామెర్లు, రేబిస్, సెప్టిక్, రక్త కేన్సర్ వంటి వ్యాధులు మరియు ఇతర అంటు వ్యాధులు కలవారు అవయవదానానికి అనర్హులు.

Dr.D.V. Raju Multi Organ Foundation KAKINADA

సెల్ : 88856 88833

# డా॥ డి.వి.రాజు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ స్పాన్సర్డ్ బై : బాదం ఛారిటబుల్ ట్రస్ట్, కాకినాడ.

# 34-1-27, దువ్వూరివారి సందు, దేవాలయం వీధి, కాకినాడ - 1, e-mail : mail@dvrmultiorganfoundation.in website : www.dvrmultiorganfoundation.in

## కుటుంబ అవయవదాన ప్రతిజ్ఞ పత్రము

తేది :

నేను/మా కుటుంబ సభ్యులు, నా / మా మరణానంతరము అవయవములు దానము చేయుటకు సంసిద్ధులై ఉన్నాము. నా / మా మరణానంతరము నా / మా అవయవములు ఇతరులకు కొత్త జీవితాన్ని ఇవ్వగలమన్న భావంతో నా / మా అంగీకారము తెలుపుచున్నాము. సహృదయంతో స్వీకరించగలరు. నా / మా కుటుంబ సభ్యుల అవయవములను అవసరమైన వారికి అమర్చుటకు గాని, వైద్య విద్యా పరిశోధనలకు గాని మీరు స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చు. **నా / మా కుటుంబ సభ్యుల వివరాలు :**

| | పేరు | వయస్సు | సెక్స్ | సంతకం | చిరునామా మరియు ఫోన్ నెంబర్లు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

ఈక్రింది భాగమును ఇద్దరు సాక్షులు పూర్తిచేయవలెను (బంధువులు లేనిచో ఇంటి ప్రక్కవారుగాని, స్నేహితులుగాని పూర్తి చేయవచ్చును)

| | పేరు | ఫోన్ నెం. | సంతకం |
|---|---|---|---|
| 1వ సాక్షి | | | |
| 2వ సాక్షి | | | |

## అవయవదాన ప్రతిజ్ఞా పత్రము నింపుటకు సూచనలు

1. ఈ పత్రమును పూర్తిచేసి, సంతకం చేసిన పిదప ఇద్దరిచే సాక్షి సంతకములు చేయించవలెను.
2. తరువాత దీనిని మా చిరునామాకు పోస్టుద్వారా పంపగలరు. పిదప వేము మీకు డోనర్ కార్డులు పంపగలము.
3. భవిష్యత్తులో మీ చిరునామాలో ఏమైనా మార్పులు ఉన్నచో వెంటనే మాకు తెలియపర్చండి.
4. ఈ ప్రతిజ్ఞా పత్రములు ఇంకా కావలసినచో మాకు వ్రాయండి లేదా ఫోటోస్టాట్ కాపీలు తీసి ఉపయోగించవచ్చును.

ప్రతిజ్ఞా పత్రమును అర్ధమయ్యేటట్లు వ్రాయండి. చేతివ్రాత సరిగా లేకపోతే డోనర్ కార్డులలో తప్పులు వచ్చే అవకాశము ఉంది. డోనర్ కార్డులు ఉచితముగా పంపబడును. వాటిని ఎల్లప్పడూ మీతోనే ఉంచుకోండి.

## మీరు మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్‌కు ఇలా సహాయం అందించవచ్చు

1. మీ ఇంట్లో లేదా మీ స్నేహితుని ఇంట్లో లేదా మీ బంధువర్గాల్లో ఎవరికైనా దురదృష్టవశాత్తు బ్రెయిన& డెత్ స్థితి సంభవిస్తే వారి కుటుంబ సభ్యులకు అవయవదానం గురించి వివరించి వారిని అవయవ దానానికి ప్రోత్సహించండి.
2. మీరు చేసే అవయవదాన ప్రతిజ్ఞ మీ కుటుంబ సాంప్రదాయంగా ఆచరించండిం.
3. అవయవదానం గురించి, అవయవదాన ప్రతిజ్ఞ గురించి అందరికి తెలియపరచి అవయవదాన ఉద్యమంలో భాగస్వాములు అవ్వండి.
4. ఎల్లప్పడు మీకు దగ్గరలోగల మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్ యొక్క ఫోన్ నెంబరు దగ్గర ఉంచుకొని, ఫౌండేషన్ సేవలను వినియోగించుకోండి.
5. మల్టీ ఆర్గాన్ ఫౌండేషన్‌కు స్నేహితులవ్వండి. మానవతా ధృక్పథముతో కూడిన ఈ కార్యక్రమాన్ని ఉదారంగా విరాళాలివ్వండి.